## విద్యార్థులకు ఉచితంగా సర్వైకల్ కేన్సర్ వ్యాక్సిన్



పేరు నమోదు చేసుకుంటున్న విద్యార్థినులు

ఆల్విన్‌కాలనీ: రాందేవ్‌రావు ఆసుపత్రి కార్నర్ స్టోన్ అనే సాఫ్ట్‌వేర్ సంస్థతో కలిసి శుక్రవారం రిక్షాపుల్లర్స్ కాలనీలోని ప్రభుత్వ పాఠశాలలో సుమారు 200 విద్యార్థినులకు ఉచితంగా సర్వైకల్ కేన్సర్ వ్యాక్సిన్ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆసుపత్రి నిర్వాహకులు విక్రందేవ్ మాట్లాడుతూ.. నేటి బాలికలను ఆరోగ్యవంతంగా పెంచితే భవిష్యత్ తరాలు ఆరోగ్యవంతమైన జీవితాన్ని గడుపుతాయన్నారు. పేషెంట్‌కి ప్రాణాపాయ స్థితిలో కృత్రిమంగా శ్వాసను అందించే వెంటిలేటర్ మానిటర్‌తో కలిసి రూ.24 లక్షలను కార్నర్ స్టోన్ సంస్థ ఆసుపత్రికి విరాళం ప్రకటించిందన్నారు. ఆసుపత్రి ఎండీ, డాక్టర్ కమలాకర్ మాట్లాడుతూ.. సర్వైకల్ కేన్సర్ వ్యాక్సిన్ ప్రోగ్రాంను ప్రతి బుధ, శనివారాలలో ఆసుపత్రిలో నిర్వహిస్తున్నామన్నారు. కార్యక్రమంలో మీరారావు, సాఫ్ట్‌వేర్ నిర్వాహకులు అభిషేక్ గుప్తా, డాక్టర్ ఛాయాదేవి పాల్గొన్నారు.

## ఉపాధి అవకాశాలు సృష్టించుకోవాలి

జిన్నారం (పటాన్‌చెరు): యువత స్వశక్తితో స్వయం ఉపాధి అవకాశాలను సృష్టించుకోవాలని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు సీజీఆర్ ట్రస్ట్ చైర్మన్ చిమ్ముల గోవర్ధన్ రెడ్డి అన్నారు. గుమ్మడిదల మున్సిపాలిటీ పరిధిలోని ఎంటిక లింగం అనే యువకుడు ఏర్పాటుచేసిన పేపర్ ప్లేట్ తయారీ ప్లాంట్ ను గోవర్ధన్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. కార్యక్రమంలో రైతు సంఘం అధ్యక్షులు సదానంద రెడ్డి, నాయకులు శ్రీనివాస్ రెడ్డి, వాసుదేవరెడ్డి, సూర్యనారాయణ, ఆంజనేయులు, సుధాకర్, చంద్రారెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, మల్లేష్, యాదగిరి, జైపాల్ రెడ్డి, శేఖర్, రాము, ట్రస్ట్ సభ్యులు, నిర్వాహకులు పాల్గొన్నారు.

## పొగాకు వినియోగం అరికడదాం

పొగాకు జిల్లా నియంత్రణ అధికారి విష్ణువర్ధన్‌రెడ్డి

పటాన్‌చెరు టౌన్: యువతలో పొగాకు వినియోగాన్ని అరికడదామని పొగాకు జిల్లా నియంత్రణ అధికారి విష్ణువర్ధన్‌రెడ్డి పేర్కొన్నారు. పటాన్‌చెరు డివిజన్ పరిధిలో శుక్రవారం బస్టాండ్ పరిసర ప్రాంతాలలో పొగాకు నియంత్రణపై ర్యాలీ నిర్వహించి, అవగాహన కల్పించి ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా పొగాకు జిల్లా నియంత్రణ అధికారి విష్ణువర్ధన్‌రెడ్డి మాట్లాడుతూ...యువత పొగాకు వినియోగం, గుట్కాలు తింటూ చిన్న వయసులోనే వివిధ రకాల కేన్సర్, గుండె జబ్బులు, ఊపిరితిత్తుల వ్యాధుల బారిన పడుతున్నారని తెలిపారు. ప్రతి ఒక్కరు సామాజిక బాధ్యతగా భావించి పొగాకు రహిత గ్రామాలకు తీర్చిదిద్దడం లక్ష్యంగా చేసుకుని ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఇందులో భాగంగానే ప్రతీరోజు ఏదో ఒకచోట అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో కానిస్టేబుల్ సామ్లు రామావత్, దత్తు, ఆటో డ్రైవర్లు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యలపై ఉద్యమిస్తాం

రామచంద్రాపురం(పటాన్‌చెరు): కాంగ్రెస్ ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని బీఆర్ఎస్ నియోజకవర్గ కోఆర్డినేటర్ వి.ఆదర్శ్‌రెడ్డి అన్నారు. శుక్రవారం పట్టణంలోని ఆయన నివాసంలో నియోజకవర్గానికి చెందిన నాయకులు, కార్యకర్తలు ఆయనను ఘనంగా సన్మానించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న స్థానిక ఎన్నికల్లో బీఆర్ఎస్ జెండాను ఎగరవేస్తామని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సమస్యలను పరిష్కారించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలం చెందుతుందని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ప్రజలకు అనేక హామీలను ఇచ్చి తీర అధికారంలోకి వచ్చిన తరువాత ఇచ్చిన హామీలను అమలు చేయడంలేదని విమర్శించారు. కార్యక్రమంలో భారతినగర్ డివిజన్ కార్పొరేటర్ సిందూ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వృద్ధుడి అదృశ్యం



రాయుడు ఏడుకొండలు

చందానగర్: వృద్ధుడు అదృశ్యమైన ఘటన చందానగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఆంధ్రప్రదేశ్‌లోని కాకినాడ జిల్లా పద్దపుడి మండలం గంద్రేడు లంక గ్రామానికి చెందిన రాయుడు సత్యం చందానగర్‌లోని డిఫెన్స్ కాలనీలో నివాసముంటున్నాడు. అతని తండ్రి రాయుడు ఏడుకొండలు (60) వారం క్రితం చందానగర్‌కు వచ్చాడు. ఈనెల 2న సిగరెట్ కోసం ఇంటి పక్కనే ఉన్న కిరాణా షాపునకు వెళ్లి తిరిగి రాలేదు. దీంతో చుట్టు పక్కల, స్నేహితులు, బంధువుల ఇంటి వద్ద వాకాబు చేసిన ఆచూకీ లభించలేదు. దీంతో శుక్రవారం చందానగర్ పోలీసులకు ఫిర్యాదు చేయగా వారు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# అటు గ్రీనరీ.. ఇటు ఆహ్లాదం..!

ఆకట్టుకుంటున్న జీహెచ్ఎంసీ సర్కిల్ కార్యాలయం

రూ.39 లక్షల వ్యయంతో 'ఇన్ఫార్మల్ థీమ్' పేరిట సుందరీకరణ



### 37 రకాల మొక్కలతో సుందరీకరణ..

కార్యాలయం ఎదుట చేపట్టిన సుందరీకరణ ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తోంది. ఇందుకోసం మొత్తం 8,145 మొక్కల్లో 37 రకాల మొక్కలను ప్రత్యేకంగా వినియోగించారు. అందులో అతి తక్కువ సంఖ్యలో ట్రావెలర్స్ పామ్ మొక్కలు 5 వినియోగించగా పాండమస్ బిగ్ లీఫ్ మొక్కలు 600 ఏర్పాటు చేశారు. ఇవన్నీ ప్రత్యేకతను సంతరించుకునేలా మారాయి. మొక్కలే కాకుండా గ్రీనరీని కూడా పలుచోట్ల ఏర్పాటు చేశారు. మధ్యలో అక్కడక్కడా పాత్‌వే తరహాలో ఏర్పాటు చేయడంతో వివిధ పనుల కోసం కార్యాలయానికి వచ్చేవారిని ఆకట్టుకుంటున్నాయి.



శేరిలింగంపల్లి సర్కిల్ కార్యాలయం ఎదుట ఉన్న గ్రీనరీ



జీహెచ్ఎంసీ శేరిలింగంపల్లి సర్కిల్ కార్యాలయం పచ్చదనంతో ఆకట్టుకుంటోంది. సుమారు రూ.39 లక్షల వ్యయంతో 'ఇన్ఫార్మల్ థీమ్' పేరిట ప్రధాన రోడ్డు నుంచి లోపలికి వచ్చే రోడ్డుకిరువైపులా, అలాగే ప్రధాన ద్వారం లోపల కూడా ఆహ్లాదకర వాతావరణం ఉండేలా ఆకర్షణీయంగా తీర్చిదిద్దారు.

–శేరిలింగంపల్లి



## ఆకట్టుకున్న రవీంద్రభారతి పాఠశాల స్నాతకోత్సవం



మాదాపూర్: మాదాపూర్‌లోని రవీంద్రభారతి పాఠశాలలో శుక్రవారం స్నాతకోత్సవాన్ని నిర్వహించారు. బోర్డ్ ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్ సెక్రటరీ శ్యామల హాజరై మాట్లాడుతూ..విద్యార్థులకు కేవలం చదువు మాత్రమే కాకుండా ఆటపాటల్లోనూ చురుకుగా పాల్గొనేలా చూడాలని అప్పుడే వారి మేధాశక్తి చురుకుగా పనిచేస్తుందన్నారు. అనంతరం ప్రతిభ చూపిన విద్యార్థులకు పతకాలు, ప్రశంసా పత్రాలను అందజేశారు. కార్యక్రమంలో డీన్ శ్రీలత, ప్రధానోపాధ్యాయురాలు హైమ, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా వేంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు





పూజలు నిర్వహిస్తున్న పీఏసీ చైర్మన్ గాంధీ, కార్పొరేటర్ శ్రీకాంత్

ఆల్విన్‌కాలనీ: వివేకానందనగర్‌లోని శ్రీవేంకటేశ్వర స్వామి దేవస్థానంలో జరిగిన శ్రీమదలర్మేల్ మంగా పద్మావతీ సమేత శ్రీవేంకటేశ్వర స్వామి వార్ల 34వ వార్షిక బ్రహ్మోత్సవం వైభవంగా జరిగింది. పీఏసీ చైర్మన్, శేరిలింగంపల్లి ఎమ్మెల్యే గాంధీ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్‌తో కలిసి శుక్రవారం ముఖ్య అతిథిగా పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం గాంధీ మాట్లాడుతూ.. బ్రహ్మోత్సవాలను వైభవంగా నిర్వహించుకోవటం సంతోషంగా ఉందన్నారు. స్వామివారి కృపా కటాక్షాలతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని వేడుకున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో రాజేశ్వరరావు, దేవినేని ప్రసాద్, నాని, సంజీవరెడ్డి, నాయినేని చంద్రకాంత్ రావు, ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్, ప్రసాద్, కృష్ణంరాజు, మల్లయ్య, అల్లం మహేష్, హరికృష్ణ, భక్తులు పాల్గొన్నారు.

## కొనసాగుతున్న వసంత నవరాత్రులు



రాయదుర్గం: గచ్చిబౌలిలోని శివసాయిక్షేత్రంలో వసంత నవరాత్రుల వేడుకలు కొనసాగుతున్నాయి. శుక్రవారం అర్చకుల వేదమంత్రోచ్చారణలు, భక్తుల జయజయనాదాల మధ్య అన్నపూర్ణాదేవి అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. మల్లెపూలతో ప్రత్యేకంగా అమ్మవారికి లక్ష్మీ సహస్రనామార్చనలను నిర్వహించారు. అంతకుముందు అమ్మవారు, కాశీ విశ్వేశ్వరుడు, షిర్డీ సాయిబాబా, ఆంజనేయ స్వామి, గణపతికి ప్రత్యేక అర్చనలు, అభిషేకాలు, ప్రత్యేక అలంకారం చేసి భక్తులకు దర్శనం కల్పించారు. శ్రీరామనవమి సీతారాముల కళ్యాణంలో ఈ వేడుకలు ముగుస్తాయని ఆలయ మేనేజింగ్ ట్రస్టీ వాసిరెడ్డి పార్వతి తెలిపారు.

## పూర్తిస్థాయి మౌలిక వసతుల కల్పనే లక్ష్యం

పీఏసీ చైర్మన్, శేరిలింగంపల్లి ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ



కొండాపూర్‌లోని ఓయూ ప్రొఫెసర్స్‌కాలనీలో సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే గాంధీ

గచ్చిబౌలి: శేరిలింగంపల్లి నియోజకవర్గంలో పూర్తిస్థాయి మౌలిక వసతుల కల్పనే లక్ష్యంగా పని చేస్తున్నామని పీఏసీ చైర్మన్, ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ పేర్కొన్నారు. కొండాపూర్ డివిజన్‌లోని ఓయూ ప్రొఫెసర్స్ కాలనీలో రూ.60.70 లక్షల వ్యయంతో చేపట్టిన సీసీ రోడ్ల పనులకు కార్పొరేటర్ హమీద్‌పటేల్‌తో కలిసి శుక్రవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దశలవారీగా అంతర్గత రోడ్లను సీసీ రోడ్లుగా మార్చుతున్నామన్నారు. ఇప్పటికే కాలనీల్లో తాగునీరు, విద్యుత్ సమస్యలు, ప్రధాన రోడ్లను మెరుగుపర్చామని, లింకు రోడ్లు, ప్రధాన రోడ్ల విస్తరణ, అండర్‌పాస్‌లను ఏర్పాటు చేశామని గుర్తు చేశారు. కార్యక్రమంలో జీహెచ్ఎంసీ అధికారులు, నాయకులు, కార్యకర్తలు, కాలనీవాసులు పాల్గొన్నారు.

## అంతరిక్ష రంగంలో దేశం ముందంజ

- ఇస్రోలోని విక్రం సారాభాయ్ విశిష్ట ప్రొఫెసర్ డాక్టర్ ఎస్ సోమనాథ్
- 'ఐఎస్‌బీ' స్నాతకోత్సవానికి హాజరు
- విద్యార్థులకు సర్టిఫికెట్ల అందజేత



సర్టిఫికెట్లు అందిస్తున్న డాక్టర్ ఎస్ సోమనాథ్, డీన్ ప్రొఫెసర్ మదన్ పిల్లుట్ల

రాయదుర్గం: అంతరిక్ష రంగంలో మన దేశం ఎంతో ప్రగతిని సాధిస్తోందని భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ (ఇస్రో)లోని విక్రం సారాభాయ్ విశిష్ట ప్రొఫెసర్ డాక్టర్ ఎస్ సోమనాథ్ పేర్కొన్నారు. గచ్చిబౌలిలోని ఇండియన్ స్కూల్ ఆఫ్ బిజినెస్ (ఐఎస్‌బీ) క్యాంపస్‌లో హైదరాబాద్ కోహర్ట్–2025లో పోస్టు గ్రాడ్యుయేట్ ప్రోగ్రాం ఇన్ మేనేజ్‌మెంట్ (పీజీపీ) క్లాస్ గ్రాడ్యుయేషన్ ప్రోగ్రాం, ఫెలో ప్రోగ్రాం ఇన్ మేనేజ్ మెంట్ (ఎఫ్‌పీఎం), ఎగ్జిక్యూటివ్ ఫెలో ప్రోగ్రాం ఇన్ మేనేజ్‌మెంట్ (ఈఎఫ్‌పీఎం) అనే డాక్టోరల్ ప్రోగ్రాంలను శుక్రవారం సాయంత్రం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన హాజరై మాట్లాడుతూ.. అమెరికా, చైనా ఇతర దేశాలకు దీటుగా మన దేశం ఇటీవల ఎంతో పురోగతి సాధిస్తోందని గుర్తు చేశారు. ఇప్పటివరకు ప్రపంచవ్యాప్తంగా 20 వేల శాటిలైట్లను అంతరిక్షంలోకి పంపించగా, అందులో మన దేశానివి 290 శాటిలైట్లు ఉన్నాయన్నారు. సాంకేతిక పరిజ్ఞానం పెరుగుతున్న నేపథ్యంలో యువత నూతన ఆవిష్కరణలపై మరింత దృష్టి సారించాలన్నారు. ప్రస్తుతం ఏఐ, ఎంఎల్ టెక్నాలజీలకు ప్రపంచవ్యాప్తంగా ఎంతో ప్రాధాన్యత పెరిగిందని, ఇప్పటికే ఏఐతో ఎన్నో మార్పులు వస్తున్నాయని, దీన్ని ప్రగతికోసమే వినియోగించాలని సూచించారు. ఐఎస్‌బీ డీన్ ప్రొఫెసర్ మదన్‌పిల్లుట్ల పర్యవేక్షణలో సాగిన కార్యక్రమంలో పలువురు ఐఎస్‌బీ ప్రొఫెసర్లు, ఫ్యాకల్టీ, అధికారులు, విద్యార్థులు, కుటుంబసభ్యులు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి పోటీల్లో క్రీడాకారులు రాణించాలి

రెజ్లింగ్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు యాదయ్య



రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన క్రీడాకారులతో జిల్లా రెజ్లింగ్ అసోసియేషన్ నాయకులు

మణికొండ: రాష్ట్ర స్థాయిలో జరిగే రెజ్లింగ్ పోటీలలో జిల్లా క్రీడాకారులు రాణించి పతకాలను సాధించాలని జిల్లా రెజ్లింగ్ అసోసియేషన్ అధ్యక్షుడు కె.యాదయ్య అన్నారు. శుక్రవారం నార్సింగి వీరాంజనేయ వ్యాయామశాలలో అండర్ 20 యువతీయువకుల ఫ్రీ స్టైల్, గ్రీకో రోమన్ స్టైల్ జిల్లా స్థాయి క్రీడాకారుల ఎంపిక పోటీలను నిర్వహించారు. పోటీలను ప్రారంభించిన ఆయన మాట్లాడుతూ... జిల్లా స్థాయిలో ఉత్తమ క్రీడతో రాష్ట్ర స్థాయికి ఎంపికయిన క్రీడాకారులు నగరంలోని ఎల్లారెడ్డిగూడలో ఈ నెలాఖరున జరిగే పోటీలలో పాల్గొంటారన్నారు. గతంలోనూ రాష్ట్ర, జాతీయ స్థాయి పోటీలలో జిల్లా క్రీడాకారులు రాణించి అనేక పథకాలను సాధించారని, ప్రస్తుత పోటీల్లోను రాణిస్తారన్నారు. ఇటీవల మరణించిన అంతర్జాతీయ రెజ్లింగ్ కోచ్ కొల్లూరు కృష్ణ ఆత్మకు శాంతి చేకూరాలని రెండు నిమిషాలు మౌనం పాటించి నివాళులర్పించారు. కార్యక్రమంలో జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ పాండు, కోశాధికారి కొల్లూరు రాజ్‌కుమార్, కమిటీ సభ్యులు రాజు, క్రైెస్ట్, శ్రీధర్, శివరాజ్, కోచ్‌లు విశ్వంబర్ సింగ్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేదలకు సీఎంఆర్ఎఫ్ వరం



చెక్కులు అందజేస్తున్న ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి

పటాన్‌చెరు టౌన్: నిరుపేదలకు కార్పొరేట్ వైద్యం అందించడంలో ముఖ్యమంత్రి సహాయనిధి అండగా నిలుస్తోందని ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. శుక్రవారం పటాన్‌చెరు డివిజన్ పరిధిలోని క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గ పరిధిలోని వివిధ గ్రామాలు, పట్టణాలకు చెందిన 91 మంది లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కార్పొరేట్ ఆసుపత్రుల్లో చికిత్స పొందిన అనంతరం ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా నిరుపేదలకు అండగా నిలుస్తున్నామని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందిస్తూ అండగా ఉంటున్నామని తెలిపారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ యాదగిరి యాదవ్, సీనియర్ నాయకులు నర్సింలు, సంజీవ్ రెడ్డి, జగన్, అరీఫ్, తదితరులు పాల్గొన్నారు.

## 'వ్యవస్థలను నాశనం చేస్తున్న పాలకులు'



కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు

చందానగర్: పాలన చేయాల్సిన పాలకులు కొందరు వ్యవస్థలను నాశనం చేస్తూ ప్రజాస్వామ్య స్ఫూర్తిని కాలరాస్తున్నారని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, కనెక్ట్ సెంటర్ ఇన్‌చార్జి దుర్గం భాస్కర్ ఆరోపించారు. మహనీయుల ఆశయాలు కాపాడడంతో పాటు ప్రజలకు స్వేచ్ఛను ప్రసాదించిన రాజ్యాంగాన్ని పరిరక్షించేందుకు దేశ వ్యాప్తంగా 'జై బాపు, జై భీమ్, జై సంవిధాన్' ప్రచారం కార్యక్రమాన్ని మదీనాగూడ కిన్నెర గ్రాండ్ హోటల్‌లో రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు చల్లా నరసింహా రెడ్డి నేతృత్వంలో శేరిలింగంపల్లి, చేవెళ్ల నియోజకవర్గాల్లో శుక్రవారం నిర్వహించారు. ముఖ్య అతిథులుగా ఆయనతో పాటు ఏఐసీసీ కోఆర్డినేటర్ పులి అనిల్ కుమార్, చేవెళ్ల, శేరిలింగంపల్లి నియోజకవర్గాల జై బాపు జై భీమ్, జై సంవిధాన్ అభియాన్ టీపీసీసీ కోఆర్డినేటర్ చైర్మన్ గుత్తా అమిత్ రెడ్డి, నియోజకవర్గ ఇన్‌చార్జి జగదీశ్వర్ గౌడ్, కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పదేళ్లకు పైగా దేశాన్ని పాలిస్తున్న బీజేపీ రాజ్యాంగాన్ని అవమానపరుస్తూ రాజ్యాంగ స్ఫూర్తిని దెబ్బ తీస్తూ అప్రజాస్వామ్య పాలన సాగిస్తున్నదని మండిపడ్డారు. టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్, రాష్ట్ర టీపీసీసీ ఇన్‌చార్జి మీనాక్షి నటరాజన్ పిలుపు మేరకు నియోజకవర్గంలోని అన్ని డివిజన్లలో పార్టీ కార్యక్రమాలను విస్తృతంగా ప్రచారం చేయాలన్నారు. కార్యక్రమంలో కోర్డినేటర్, కంటెస్టెడ్ కార్పొరేటర్లు, డివిజన్ అధ్యక్షులు, సీనియర్ నాయకులు, మహిళలు, యూత్ కాంగ్రెస్, ఎన్ఎస్‌యూఐ, మైనార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# నేడు విద్యుత్ సరఫరా ఉండని ప్రాంతాలు

చందానగర్: చందానగర్ సెక్షన్ హఫీజ్‌పేట్ సబ్ స్టేషన్ పరిధిలోని 11 కేవీ ఫీడర్ల పరిధిలో మరమ్మతుల కారణంగా శనివారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ఏఈ దీప్తి శుక్రవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు.

- హఫీజ్‌పేట్ ఫీడర్ పరిధిలో ఉదయం 9 నుంచి 11.30 వరకు ప్రకాశ్‌నగర్, హఫీజ్‌పేట్ బ్రిడ్జి ఏరియాల్లో విద్యుత్ సరఫరా నిలిపేస్తామని తెలిపారు.
- మార్తాండనగర్, ఆదిత్య ఇంపీరియల్ హైట్స్ ఫీడర్ల పరిధిలో మధ్యాహ్నం 3 నుంచి సాయంత్రం 4 వరకు ఆదిత్య ఇంపీరియల్ హైట్స్, ప్రకాశ్‌నగర్, వినాయకనగర్ ఏరియాలు.
- మదీనాగూడ, పాపిరెడ్డి కాలనీ సబ్‌స్టేషన్ల పరిధిలో నూతన సర్వీసులు, లైన్ మార్పులు కోసం హనుమాన్ టెంపుల్, ప్రేమ్‌నగర్ ఫీడర్ల పరిధిలో మధ్యాహ్నం 3.30 నుంచి సాయంత్రం 4 వరకు విద్యుత్ సరఫరా ఉండదు.

**హఫీజ్‌పేట్ సెక్షన్ పరిధిలో..**

హఫీజ్‌పేట్ సబ్‌స్టేషన్ పరిధిలోని 11 కేవీ ఫీడర్ల పరిధిలో మరమ్మతుల కారణంగా విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఏఈ ఇంద్రసేనారెడ్డి శుక్రవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు.

- హఫీజ్‌పేట్ ఫీడర్ పరిధిలో ఉదయం 9 నుంచి 11 వరకు యూత్‌కాలనీ, ఓల్డ్ హఫీజ్‌పేట్, సాయినగర్, వార్డ్ ఆఫీస్, గ్రీన్ బవార్చి, రైల్వే స్టేషన్ ఏరియాలు.
- ఆదిత్యనగర్ ఫీడర్ పరిధిలో సాయంత్రం 4 నుంచి 5 వరకు ఆదిత్యనగర్, ఎస్‌సీబీ కాలనీ, ఫ్రెండ్స్ ఫంక్షన్ హాల్ ఏరియాలు.
- శ్రీలా ఫీడర్ పరిధిలో ఉదయం 9 నుంచి 11 వరకు శ్రీలా విల్లాస్, కల్వరి చర్చి, వాటర్ వర్క్స్ ఏరియాలు.
- విశ్వంభర ఫీడర్ పరిధిలో ఉదయం 9 నుంచి 11 వరకు విశ్వంబర, శిల్పా ఎవెన్యూ ఏరియాలు.

**వేమనకాలనీ సెక్షన్‌లో..**

వేమనకాలనీ సబ్‌స్టేషన్ పరిధిలోని 11 కేవీ ఫీడర్ల పరిధిలో మరమ్మతుల కారణంగా విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ఏఈ శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు.

- భవానీపురం ఫీడర్ పరిధిలో మధ్యాహ్నం 3 నుంచి సాయంత్రం 5 వరకు రాజేందర్‌రెడ్డి కాలనీ, అమీన్‌పూర్ మెయిన్ రోడ్డు, పద్మజ కాలనీ ఏరియాలు.
- కేఎస్ఆర్ ఎన్‌క్లేవ్ ఫీడర్ పరిధిలో ఉదయం 10.30 నుంచి 11 వరకు కేఎస్ఆర్ ఎన్‌క్లేవ్ (జనప్రియ టౌన్‌షిప్ నుంచి అయ్యప్ప స్వామి టెంపుల్), పీజేఆర్ రోడ్డు నంబర్ 2,4,6,8 ప్రాంతాలు.
- ఎస్టీపీ ప్లాంట్ ఫీడర్ పరిధిలో మధ్యాహ్నం 3 నుంచి సాయంత్రం 5 వరకు ఎస్టీపీ ప్లాంట్, భవానీపురం, రెడ్డి కాలనీ, వీకర్ సెక్షన్, శంకర్‌నగర్ ప్రాంతాలు.
- సురక్షా ఎన్‌క్లేవ్ ఫీడర్ పరిధిలో మధ్యాహ్నం 3 నుంచి సాయంత్రం 5 వరకు విద్యానగర్, సురక్షా ఎన్‌క్లేవ్, రాజేందర్‌రెడ్డి నగర్, సత్య ఎన్‌క్లేవ్, శుభోదయ కాలనీ, అపర్ణ హెటీ సర్వీస్ ప్రాంతాలు.
- ఇక్రిశాట్ కాలనీ ఫీడర్ పరిధిలో సాయంత్రం 4 నుంచి 4.30 వరకు ఆర్వీ నిర్మాణ్ అపార్ట్‌మెంట్, గ్రీన్ హిల్స్ అపార్ట్‌మెంట్, కేఎస్ఆర్ ఏరియా అయ్యప్ప స్వామి టెంపుల్ నుంచి అపర్ణ రోడ్డు, ఇక్రిశాట్ కాలనీ.

**శేరిలింగంపల్లి డివిజన్‌లో..**

శేరిలింగంపల్లి: మరమ్మతుల కారణంగా పలు ఫీడర్ల పరిధిలో శనివారం విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు నల్లగండ్ల ఏఈ వెంకట్‌నారాయణ రెడ్డి తెలిపారు

- 11కేవీ దూబే కాలనీ ఫీడర్ పరిధిలో మధ్యాహ్నం 3 నుంచి 5 గంటల వరకు ఆదర్శనగర్, దూబే కాలనీ, సాంటా మరియా స్కూల్ ఏరియాలు.
- 11 కేవీ సాయిరాంనగర్ కాలనీ ఫీడర్ పరిధిలో మధ్యాహ్నం 3 నుంచి 3.30 వరకు సాయిరాం నగర్ కాలనీ, డైమండ్ హిల్స్.
- 11కేవీ దూబే కాలనీ ఫీడర్ పరిధిలో మధ్యాహ్నం 2.30 నుంచి సాయంత్రం 4 గంటల వరకు ఆదర్శనగర్, దూబేకాలనీ, సాంటా మరియా స్కూల్ ఏరియాలు.
- 11 కేవీ ఎఫిస్టిమో గ్లోబర్ ఫీడర్ పరిధిలో మధ్యాహ్నం 3.30 నుంచి సాయంత్రం 4 గంటల వరకు నల్లగండ్ల హుడా కాలనీ, ఎఫిస్టిమో స్కూల్ ఏరియాలు.
- 11 కేవీ లక్ష్మీవిహార్ ఫీడర్ పరిధిలో మధ్యాహ్నం 3 నుంచి సాయంత్రం 4 గంటల వరకు లక్ష్మీవిహార్ ఫేజ్ 1, ఫేజ్ 2 కాలనీలు డాక్టర్స్ కాలనీ ఏరియా.
- 11 కేవీ లేక్ వ్యూ ఫీడర్ పరిధిలో మధ్యాహ్నం 3 నుంచి సాయంత్రం 4 వరకు నల్లగండ్ల హుడా, లేక్ వ్యూ ఏరియాలు.
- 11 కేవీ గుల్‌మొహర్‌పార్కు ఫీడర్ పరిధిలో మధ్యాహ్నం 3 నుంచి సాయంత్రం 4 వరకు గుల్‌మొహర్‌పార్కు కాలనీ, డాక్టర్స్ కాలనీ ఏరియాలు.

**గచ్చిబౌలి డివిజన్‌లో**

గచ్చిబౌలి: మరమ్మతుల కారణంగా శనివారం విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు కొండాపూర్ ఏఈఎస్ రంగారెడ్డి తెలిపారు. మధ్యాహ్నం 3 నుంచి సాయంత్రం 5 గంటల వరకు ఓయూ ప్రొఫెసర్స్ కాలనీ, మాధవహిల్స్, గోల్డెన్ తులీప్ రోడ్ నంబర్ 1,2,3,4,5, వెంకట రమణ టాటా మోటార్స్ లేన్, రాఘవేంద్ర కాలనీ హైటెన్షన్ రోడ్డు, జేవీజీహిల్స్, శిల్పావ్యాలీ, సెంట్రల్ పార్క్ ఫేజ్–2, గాయత్రి లేఅవుట్, కాంతివనం, ఇండిస్ అపార్ట్‌మెంట్.

**మాదాపూర్ డివిజన్‌లో..**

మాదాపూర్: ఫీడర్ల మరమ్మతు కారణంగా శనివారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ఆయా శాఖ అధికారులు తెలిపారు. హుందాయ్ 11 కేవీ ఫీడర్ పరిధిలో ఉదయం 11 నుంచి సాయంత్రం 5 గంటల వరకు మెరీడియన్ పాఠశాల, ఎన్ కన్వెన్షన్, బుట్టా కన్వెన్షన్ పరిసర ప్రాంతాలు, ఎన్ఐఏ, సూర్య పేపర్ కార్యాలయం, సలీమ్ టీ స్టాల్ తదితర ప్రాంతాలు. అలాగే 11కేవీ ఎస్‌బీఐ కాలనీ ఫీడర్ మరమ్మతుల కారణంగా మధ్యాహ్నం 3.30 నుంచి సాయంత్రం 4 గంటల వరకు ఆర్‌ఆర్ అరాఅ వైన్స్, ఎస్‌బీఐ కాలనీ, చంద్రానాయక్ తండా తదితర ప్రాంతాల్లో తదితర ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా ఉండదని, వినియోగదారులు గమనించి సహకరించాలని ఆయన కోరారు.